### పేదల ఇళ్ల స్థలాలను కాజేసిన

# అక్రమార్కులపై చర్యలు చేపట్టండి

**వందలాది మంది బాధితులకు ఇకనైనా న్యాయం చేయండి..రక్షణ కల్పించండి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కోరిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**ఏలూరు, మేజర్‌న్యూస్:** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన 560 మంది పేద కుటుంబాల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన 12.18 ఎకరాల పట్టా భూమిని కబ్జా చేసిన వైఎస్ఆర్సీపీ నాయకుడు మోరు రామరాజుపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి వందలాదిగా చేరనున్న గ్రామస్తులు.బాధితులకు బాసటగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకార్యక్రమంలోగ్రామపెద్దలు, బాధితుల తో కలిసి జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందచేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ఇళ్ల స్థలాలు ఇస్తామని తమ వద్ద నుంచి రూ.76 లక్షల రూపాయలు వసూలు చేసి మోరు రామరాజు గ్రామం మొత్తాన్ని మోసం చేశాడంటూగ్రామస్థుల ఫిర్యాదు చేశారు.పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిని చేపల చెరువుగా మార్చేసారుఅనిఫిర్యాదులో పేర్కొన్నారు.

సత్వరమే విచారణ చేపట్టి, పేదలను మోసం చేసిన మోరు రామరాజు పై చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ఎమ్మెల్యేకోరారు.జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యం లో విచారణకు అదేశిస్తామని కలెక్టర్ వెట్రి సెల్వి ఎమ్మెల్యేకు తెలిపారు.తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన వందలాది మంది వడ్డీ గూడెం గ్రామస్తులు.

### రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా

# కూటమి ప్రభుత్వ పాలన

**నూజివీడు మండలంలో రూ.43.50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు**

**ఉపాధి హామీ పనుల అవకతవకలపై చర్యలకు మంత్రి పార్థసారథి ఆదేశం**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఘనమైన విజయాన్ని అందించారని ఈవిజయాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా భావించకుండా బాధ్యతగా భావించి రాష్ట్రఅభివృద్ధికి కృషిచేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథిపేర్కొన్నారు.సోమవారం నూజివీడు మండలం సుంకొల్లు ,యనమందల, బత్తులవారి గూడెం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో ఎన్.డి.ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు. అక్కడ ప్రజల సమస్యలను మంత్రి పేరు పేరున అడిగి తెలుసుకున్నారు. నూజివీడు మండలంలో రూ. 43.50, లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు. నూజివీడు మండలం యనమందల గ్రామంలో రూ. 15 లక్షల తో నిర్మించే సిమెంట్ రోడ్డు, సుంకొల్లు గ్రామంలో రూ.7.50లక్షలతో నిర్మించేసిమెంట్‌రోడ్డు, బత్తులవారి గూడెంలో రూ.21లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకుమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం రాష్ట్రగృహనిర్మాణ,సమాచారపౌర సంబంధాల శాఖామంత్రి కొలుసుపార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. 100 రోజులు పూర్తిచేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుంటుందని తెలిపారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ఈసందర్భంగా తననుకలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీఇచ్చారు.నూజివీడు నియోజక వర్గంలోగతంలో మూత పడిన పరిశ్రమలను త్వరలో పునప్రారంభించి తద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు మంత్రితెలిపారు. సుంకొల్లు,యనమందల, బత్తులవారి గూడెం గ్రామాలలో పలు సమస్యలను గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే సమస్యలు పరిష్కరించమని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.సుంకొల్లు గ్రామంలో త్రాగునీటి, సమస్య, డ్రైనేజీ సమస్య, సిసి రోడ్ల సమస్య, సాగునీటి సమస్య విద్యుత్ స్తంభాల ,ఇండ్ల స్థలాల సమస్య,ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.యనమందలలో వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, హరిజన వాడలో ఇళ్ల స్థలాలు, మురుగునీరు, దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధితఅధికారులుకు మంత్రి ఆదేశించారు.సుంకొల్లు గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో అవకతవకలపై ఆరా తీయగా రూ.24లక్షలు నూజివీడు మండలంలోరూ.64లక్షలపక్కదారి పట్టినట్లు గమనించిన మంత్రి ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి ఫీల్డ్ అసిస్టెంట్ , ఇతర అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి నిధులు మొత్తం రికవరీ చేయాలని డ్వామా పిడిని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు.

గ్రామంలో జాబ్ కార్డు లేకుండా సంతకాలు లేకుండా డ్రా చేసిన నిధులు రికవరీ చేసి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. గ్రామంలో పంచాయతీ సెక్రటరీ,ఏఎన్ఎం,విద్యుత్ లైన్‌మేన్, తదితర సిబ్బంది, అధికారు లందరూ అందుబాటులోఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్,మండలఅభివృద్ధి అధికారి, స్థానిక నాయకులు గద్దె రఘు,ఎన్,వేణు,కెశ్రీను, ఎమ్ రాజా,ఎమ్ఎన్ సత్యన్నారాయణ, ఎ.సీతారామరాజు పంచాయతీరాజ్ ,విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలు నాణ్యతతో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార సిస్టం కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను అర్జీదారుడు సంతృప్తిచెందేలాసకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశం మందిరంలోనిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం. ముక్కంటి, కె.భాస్కర్,అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.కొంతమందివిభిన్న ప్రతిభావంతులు తమ సమస్యల పరిష్కారం కోసం రాగా సమావేశ వేదిక దిగి వారిదగ్గరకే వెళ్లి వారి సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగాఅడిగి తెలుసుకున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఆయా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

అందిన అర్జీలలో కొన్ని..దెందులూరు మండలం కొవ్వలికి చెందిన నెరుసు మణికంఠకు సంబంధించి వారి తల్లిదండ్రులు అర్జీనిస్తూ నూరుశాతం అంగవైకల్యంతో తమ కుమారుడు బాధపడుతున్నాడని అతనికి ప్రభుత్వం తరపునప్రత్యేక పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపైకలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, డిఆర్డిఏ పిడిలను ఆదేశించారు. భీమడోలుకు చెందిన భీమడోలు వీరప్రతాప్ అర్జీనిస్తూ డప్పు కళాకారుడుగాప్రస్తుతం పెన్షన్ పొందుతున్నానని అయితే తన వికలాంగత్వాన్ని పరిశీలించి విభిన్న ప్రతిభావంతుల అందించే ప్రత్యేక పెన్షన్ ఇప్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వీరికి సదరం ధృవీకరణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. కామవరపుకోట మండలం ఉప్పలపాడు కు చెందిన ప్రగఢ సీతామాలక్ష్మీ అర్జీనిస్తూ తమ కుమారుడు ఆస్తి వ్రాయించుకొని తమను పోషించడం లేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద ఈ విషయంపై విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం ఆర్డిఓను ఆదేశించారు. ఏలూరుకు చెందిన ఎ. రంగారావు అర్జీనిస్తూ వట్లూరు లోని సర్వేనెం. 353 సంబంధించి అడంగళ్ రిజిస్టర్ లో తమ పేరును నమోదు చేయాలని కోరారు. దెందులూరు మండలం గంగన్నగూడెం కు చెందిన మొటపర్తి గాంధీ అర్జీనిస్తూ తన వృధ్ధాప్య పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో

# ఇద్దరికి జీవిత ఖైదు

**- మారు తండ్రి, అతనికి సహకరించిన కన్నతల్లి కటకటాల పాలు**

**ఏలూరు ఫోక్సో కోర్టు సంచలన తీర్పు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కన్న తల్లి, మారు తండ్రికి జీవిత ఖైదు విధించిన న్యాయస్థానంఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారం చేసిన మారు తండ్రి పుట్టా సతీష్ పవన్ కుమార్.అతనికి సహకరించిన బాలికల కన్న తల్లి పుట్ట విజయలక్ష్మి ఫణి రూప.2023 జులై 12 న బాలికల ఫిర్యాదుతో రెండు రోజుల్లో తల్లి, తండ్రి ఇద్దర్నీ అరెస్ట్ చేసిన పోలీసులు అమానవీయ ఘటనపై ఫోక్సో కేసులో వాదనలు వినిపించిన ఏపిపి లు డి.వి. రామాంజనేయులు, బ్రహ్మయ్య.బ్రతికి ఉన్నంతకాలం యావజ్జీవ కారాగార శిక్ష,18 వేల రూపాయలు జరిమానా విధించిన ఏలూరు పోక్సో కోర్టు జడ్జి ఎస్ .ఉమా సునంద.ఈ కేసులో తప్పుడు పుట్టిన తేదీ ధృపత్రాలు సృష్టించిన నిందితులు షేక్ సత్తార్ బి, ఎస్.కె నాగూర్ హుస్సేన్ వలి, వీణాలకు రెండేళ్ల సత్ప్రవర్తనతో మెలిగే శిక్ష విధించిన ఫోక్సో కోర్టు జడ్జి. బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన ఏలూరు ఫోక్సో కోర్టు.ఈ కేసును జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని కోర్టు లైజెన్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో ట్రయల్ మొదలైన క్షణము నుంచిజిల్లాకోర్ట్ మానిటరింగ్‌సెల్ పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ నున్న మురళీకృష్ణ , కోర్ట్ మానిటరింగ్ లైజెన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు గారు ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ ఎం.శ్రీనివాసరావు, ఎం.వి రమణ, మహిళా పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ కె లక్ష్మీ నారాయణ సాక్షులను ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడిన విషయంలో జిల్లా ఎస్పీగారుసిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించినారు.

## అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి..**



**భీమవరం,మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అధికారులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధేశించిన సమయంలో శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ (మీ కోసం) నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, అర్జీల పరిష్కారానికి మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్మెంటు ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 271 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయిలి.

యర్రంశెట్టి సూర్యవతి భీమవరం పురపాలక సంఘం పరిధి గునుపూడి నివాసి. నేను వృద్ధాప్యంలో ఉన్నాను నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇప్పటివరకు పెద్దబ్బాయి బాగానే చూసారు, రెండవ అబ్బాయి వంతు వచ్చినప్పుడు నేను చూడను అని నిర్మోహమాటంగా చెప్పాడు. వృద్ధాప్యంలో ఉన్న నాకు న్యాయం చేయండి.గోనబోయిన సురేష్ ఉండి మండలం అర్తమూరు గ్రామనివాసి. నా 50 సెంట్లు భూమి కుటుంబ అవసరాలకు విక్రయిస్తే, సబ్ రిజిస్ట్రారు వారు విక్రయించుటకు కుదరదని రిజిస్ట్రేషన్ చేయడం లేదు న్యాయం చేయాలని కోరారు.కమ్మిల శ్రీ వెంకటరంగపెరుమాళ్ళు ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామ నివాసి. ఇంటి స్థలం ఆక్రమణకు గురైంది కొలతలు కొలిపించి నాస్థలం స్వాధీనం చేయవలసిందిగా వేడుకున్నారు.వీరా సత్యనారాయణ గణపవరం మండలం ముప్పర్తిపాడు గ్రామ నివాసి. ఇంటి పక్క వాళ్ళు మలమూత్రాలు, వేస్ట్ వాటరును పంట కాలువలోకి వదులుతున్నారు. విచారణ చేసి పంట కాలువలను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా,గ్రామ సచివాలయాల అధికారి డా.కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు,సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, వివిధ శాఖల జిల్లా అధికారులు,వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పీకి దళిత నేతల వినతి**



**భీమవరం,మేజర్‌న్యూస్:**ఉండిఎమ్మెల్యేకనుమూరి రఘురామ కృష్ణంరాజు అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నయీం అస్మికి సోమవారం ఎస్పీ కార్యాలయంలో దళిత నాయకులు వినతి పత్రాన్ని అందించారు. దళిత నాయకులు కేసి రాజు, నెలపాటి భాస్కర రావు, పాలపర్తి జోనా, కటికితల రెజినాల్డ్, శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఒక రాజకీయ పార్టీ కోసం ఒక మతం కులం కోసం కావాలని దురుద్దేశంతో ప్రవర్తించారని, ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహం చట్టం కూడా మోపి ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించి విగ్రహాలను నిర్మించి గౌరవిస్తున్నారని, ఈ విధంగా అటువంటి మేధావిని అవమాన పరచడం దారుణమని, ఈ సంఘటన దళితుల హృదయాలను గాయపరిచాయని, ఈ సంఘటనను ఎస్సీ ఎస్టీ ఏట్రాసిటీ కేసు కింద నమోదు చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే చేసిన దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# 'గూడెం'గాన గంధర్వుడు నజీరుద్దీన్

**'పట్టుమని 20 సంవత్సరాల పూర్తి కాకముందే ఈటీవీవారిపాడుతా తీయగాలో టాప్ ఫైవ్ ప్లేస్, జీ తెలుగు సరిగమప సెకండ్ ప్లేస్,అనంతరం ఛాంపియన్షిప్ కైవసం ఇప్పుడు ఆహా వారి తెలుగుఇండియన్ ఐడల్‌లో తొలి స్థానం సాధించిన షేక్ నజీరుద్దీన్‌కు సర్వత్ర ప్రశంసలు లభిస్తున్నాయి.'**








**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నవంబర్ రెండు 2004లో షేక్ మదీనా బీబీ బాజీల ముద్దుబిడ్డ నజీరుద్దీన్ తాడేపల్లిగూడెం లో జన్మించాడు. తాత ఘంటసాల ఖాసిం అంటే తెలియని వారు ఎవరు ఉండరు. ఏడు సంవత్సరాల ప్రాయంలోని తాత కాసిం అమ్మమ్మ మస్తాన్ బిబిల వద్దకు రావడం, తాతతో పాటు కచేరీలకు వెళ్లి కీబోర్డు ప్లేయర్‌గా కళాకారుడుగా అరంగేట్రం చేశాడు. తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ ఎనిమిదవ తరగతి వరకు తాడేపల్లిగూడెంలో తొమ్మిది పది తరగతుల పిప్పర లో ఇంటర్ విద్య కోసం గుంటూరు శ్రీ మేధలో విద్యను కొన సాగించాడు. ప్రస్తుతం సీఏ లో ఆర్టికల్షిప్ చేయడానికి సిద్ధంగా ఉన్న తరుణం లో ఆహా వారి తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 లో పోటీ చేసే అవకాశం వచ్చింది. సాధించిన **ముఖ్య విజయాలు..**2017 ఎస్పీ బాలసుబ్రమణ్యం సారధ్యంలో నిర్వహిస్తున్న పాడుతా తీయగాలో టాప్ ఫైవ్ లో స్థానం రావడంతోమరింతఉత్సాహం పెరిగింది. 2019 జీ తెలుగు వారు నిర్వహించిన సరిగమప పోటీలలో ద్వితీయ స్థానం సాధించాడు. తిరిగి 2023 జీ తెలుగు సరిగమప ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నాడు.

పాడుతా తీయగా జీ తెలుగు సరిగమప కార్యక్రమాలకు తల్లి మదీనా బేబీ తోడుగా వెళ్ళగా నజీరుద్దీన్ అద్భుతమైన ప్రదర్శనలు చేసి బాలు గారితో సైతం ప్రశంసించ బడ్డాడు. తదనంతర కాలంలో తల్లి మదీనా బీబీ అనారోగ్యంతో మృతి చెందిన తర్వాత 2024 ఆహా వారి తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 లో తాత కాసిం తో కలిసి పోటీలకు వెళ్లడం అక్కడ తొలి స్థానంలో నిలవడం గూడెం ప్రజలకు ఒక అపురూప ఘటనగా మిగిలిపోతుందంటంలో అతిశయోక్తి లేదు. రానున్న పది రోజులలో విదేశాలకు వెళ్లి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం రావడం ఎంతో ఆనందదాయకమని విజేత నజీరుద్దీన్ అన్నాడు. శ్రీరామ్ తమన్, గీతా మాధురి, కార్తీక్ ల సూచనలు తనకు ఎంతో ఉపకరించాయని, తమన్ సహకారంతో పవన్ కళ్యాణ్ చిత్రంలో పాట పాడే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందదాయకమని అన్నాడు. ఏడు ఎనిమిది సంవత్సరాల వయసులో బలవంతంగా తాత ఖాసింతో పాటు వెళ్లి కీబోర్డు వాయించేవాడి నని పాత పాటకు అనుకరణగా పాట పాడేవాడి నని ఫలితంగా ఈ ఉన్నత స్థితికి వచ్చినట్లు తెలియజేశాడు. తల్లి గతించిన తాత తోడ్పాటుతో తండ్రి బాజీ చెల్లి వహీదా రెహ్మాన్ మామయ్య నాగూర్ వీరందరూ తోడ్పాటు ఆశీస్సులు ఇంత ఉన్నత స్థితికి తనను తీసుకువచ్చాయని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**శాసనసభ్యుని సత్కారం..**ఆహా ఛానల్‌లోఇండియన్ ఐడిల్ ఫేస్ త్రీ పాటల పోటీల్లో విజేతగా నిలిచిన తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన నజీరుద్దీన్‌ను శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, సత్కరించారు. మంచి పాటలతో అందరినీ అలరింపజేసి మన తాడేపల్లిగూడెం పట్టణానికి ఇది ఒక గర్వకారణ మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గాయకుడిగా షేక్ ఖాసిం తన మనుమడు నజీరుద్దీన్‌ను మంచి సంగీత గాయకుడిగా తీర్చిదిద్దడంతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా బహుమతులు సాధించడం అభినందనీయం అన్నారు. నజీరుద్దీన్ ఉన్నతికి ఎప్పుడు ఏ అవసరమైన తాముంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పవన్ కళ్యాణ్ చిత్రంలో ఒక పాట పాడే అవకాశం లభించడం, ఇప్పటికే రెండు సినిమాలలో నజీరుద్దీన్ పాటలు పాడడం అభినందనీయం. ఐదారు దేశాల్లో పాటలు పాడే అవకాశం లభించింది. ఈ సందర్భంగా నజీరుద్దీన్ ఎమ్మెల్యే సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# కొప్పులవారిగూడెంలో బంగారం, వెండి చోరీచేసిన దొంగలు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం కొప్పులవారిగూడెంలో కొనకళ్ళ సీతాబాయ్ అనే మహిళకు సంబంధించిన సుమారు ఎనిమిది కాసుల బంగారం,ఒక కేజీ వెండిని గుర్తు తెలియని దొంగలు అపహరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి సీతాబాయ్ తమ కుమార్తెకు అనారోగ్యంగా ఉందని మూడు రోజుల క్రితం ఏలూరులోని కుమార్తె ఇంటికి వెళ్లారు. మరల తిరిగి సోమవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో కొప్పులవారిగూడెంలోని తమ ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలోని ఎనిమిది కాసుల బంగారం,కేజీ వెండి దొంగిలించినట్లు సీతాబాయ్ గుర్తించారు. వెంటనే ఆమె తమ కుమారుడికి పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు. పెదవేగి పోలీసు వారు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కృష్ణా కాలవ ద్వారా నీరు విడుదల చేయించాలి

## జిల్లా కలెక్టర్‌తో జడ్పీ చైర్ పర్సన్ భేటీ



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పెదపాడు మండలంలోని కొన్ని గ్రామాల్లో పంట పొలాలు మునిగిపోయాయని, కావున రైతులు క్రొత్త పంట వేసుకోనుటకు వీలుగా కృష్ణా కాలువ ద్వారా నీటిని విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో, కలెక్టర్ గారు తక్షణమే ఎస్.ఈ. ఇరిగేషన్ అధికారిని ఫోన్ చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ చర్యలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని ఘంటా పద్మశ్రీ తెలిపారు.

# చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు



**జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** సోమవారం తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సెమినార్ హాల్‌లో స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లోబహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత అనే అంశంపై నిర్వహించిన చర్చ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ చర్చ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులపై జరుగుచున్న అఘాయిత్యాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత అంశాలపై ఆ అంశాలలో నిష్ణాతులు అయిన మేధావులతో చర్చించి వారి అభిప్రాయాలను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయిని మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు, పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పని ప్రదేశాలు, పరిశ్రమలు, పాఠశాలలు, వసతి గృహాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతి సంస్థలోనూ మహిళల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆటకాయిలు, పోకిరీలు రాత్రి సమయాల్లో విచ్చలవిడిగా తిరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
మహిళలపై జరుగుచున్న అఘాయిత్యాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఏ దేశంలో కూడా స్త్రీలపై ఇలాంటి వివక్షతలు జరగకూడదని అన్నారు. 1993 నుండి ఒక లక్ష 68 వేల కంపెనీల్లో స్త్రీలపై లైంగిక వేధింపులు జరిగినట్లు కేసులు నమోదు అయ్యాయన్నారు. అలాంటి వారికి ఆరు కోట్ల యాభై లక్షలు రూపాయలను బాధితులకు పరిహారంగా అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రధాన మంత్రి ముద్ర యోజన మహిళలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని రంగాలలో ముందున్న స్త్రీలపై దాడులు జరుగుతూనే ఉన్నయని అన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు జాతీయ మానవ హక్కుల కమిషన్ ద్వారా సత్వర న్యాయం అందేలా సహకరిస్తామని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాలలో, సంస్థలలో కౌన్సిలింగ్ ఇచ్చే ప్రొఫెసర్లను నియమించాలని అన్నారు. కుటుంబాలలో ఆడ, మగ అనే లింగ బేధం లేకుండా చూడాలన్నారు. స్త్రీలపై అఘాయిత్యాలు జరగకుండా షార్ట్ ఫిలింలో అడ్వర్టైజ్మెంట్ ల ద్వారా సంస్థల్లోనూ, కాలేజీల్లోనూ, బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించడం ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి, నిట్ కళాశాల రిజిస్టర్ దినేష్ శంకర్ రెడ్డి, హార్టికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ కరుణశ్రీ, స్త్రీలపై జరిగే వివక్షతలపై మాట్లాడారు. డివైఈవో రవీంద్ర భారతి, బాపయ్య శర్మ, అడ్వకేట్ శ్యాంప్రసాద్, ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ, డాక్టర్ చిట్యాల సురేంద్ర, ఎన్ఐటి ప్రొఫెసర్ కార్తీక శర్మ, విద్యార్థులు, వివిధ సంస్థలకు చెందిన వారు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డీవో, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, స్పందన ఫౌండేషన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రుస్తుంబాద గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం

## - పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 100 రోజుల్లో పెద్దల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5 లతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటెన్లను ప్రారంభించడం,నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతు మెగా డీఎస్సీ తో 16437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీని చేపటడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులు భద్రత కలిపించడం తదితర మంచి పనులను కూటమి ప్రభుత్వం చేసిందన్నారు.ప్రతి నెల ఒకటో తరికునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని,రూ.16774.47 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను అదుకున్నామని నాయకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మైలా బత్తుల సోనీ,తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరి రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డులో కల్తీపై విచారణ జరపాలి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరిగినటువంటి దైవ అపరాధ నిమిత్తం పట్టణంలోని శ్రీ వరాల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు సోమవారం నిరసన ర్యాలీనిర్వహించారు .తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలతో పాటు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గరనిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందించారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రికొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు , బిజెపి నరసాపురం ఇంచార్జ్ మేకల సతీష్ తదితరులుపాల్గొన్నారు.

# మాల నాయకులు హౌస్ అరెస్ట్





**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని చించి వేయటాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగాసోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు మాలల ఐక్యవేదిక సన్నద్ధమయింది. నరసాపురం నియోజకవర్గం మాలల ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులను, ప్రముఖులనుపోలీసులు ఉదయం 6 గంటల నుండి హౌస్ అరెస్ట్ చేశారు.అధ్యక్షులు సో డదాసి శ్రీధం ను సరిపల్లిలోని ఆయన నివాసంలో, కార్యదర్శి కాకిలేటి ఆనందకుమార్‌ను చి ట్టవరంలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎంపీగా పనిచేసి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రామకృష్ణంరాజుకు ప్రజాస్వా మ్యం పైన, రాజ్యాంగం పైన అవగాహన లేదని అన్నారు. రాజ్యా ంగం కల్పించిన హక్కుల వల్లనే ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారని అటువంటి రాజ్యాంగ నిర్మాత ఫ్లెక్సీ ని చించి వేయటం దుర్మార్గం అని అన్నారు. రఘురామకృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, ఎమ్మెల్యే పదవి నుండి డిస్మిస్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛత హీ సేవలో ప్రత్యేక గుర్తింపు





**భీమడోలు, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య పరిరక్షణలో కీలకపాత్ర వహించే పారిశుద్ధ్య కార్మికులకు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, భీమడోలు మండల ప్రత్యేక అధికారి, బిసి కార్పొరేషన్ జిల్లా అధికారి నాగరాణి, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. మందులను అందజేశారు. రానున్న కాలంలో పారిశుద్ధ్య కార్మికులకు వారి పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందించడంలో ప్రాధాన్యతను ఇచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య సేవలను నించేందుకు ఏర్పాటుచేసిన టీం సభ్యులు డాక్టర్ రష్మీ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ అశ్విని ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్‌ఎన్.సునీత పారిశుద్ధ్య కార్మికులు తమ పని సమయంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో భీమడోలు పంచాయతీ విస్తరణ అధికారి ఎ. సుందరి, వివిధ గ్రామ పంచాయతీకి చెందిన కార్యదర్శులు, కూటమి పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# "పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి

## రైతులకు ఎమ్మెల్యే చింతమనేని సూచన



**పెదవేగి,మేజర్‌న్యూస్:** సాగులో సాంకేతిక మెళకువలు నేర్పి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయటమె లక్ష్యంగా ప్రారంభించిన"పొలం పిలుస్తుంది"కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలనీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమ పోస్టర్ ను దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం కూటమినాయకులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన మరింత అవగాహన, నైపుణ్యము, కొత్త పద్ధతులను వారి అక్షరాస్యత స్థాయిలకు అనుగుణంగా సులభంగా అర్థమయ్యే రీతిలో అందజేస్తూ, పంట ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికతలు వ్యాప్తి చేయడం ద్వారా, సాగు వ్యయాన్ని తగ్గించడం,మెరుగైన సాగుపద్ధతులను అవలంబించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఆదాయ స్థాయిలను పెంచడమే లక్ష్యంగా "పొలం పిలుస్తుంది" అనే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఖరీఫ్‌లో 4 నెలలు, రబీలో 4నెలలు పాటు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని,ఈకార్యక్రమాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, బొప్పన సుధా,లావేటి శ్రీనివాస్,నంబూరి నాగరాజు, వ్యవసాయశాఖ అదనపుసంచాలకులు వై.సుబ్బారావు, వ్యవసాయ శాఖ అధికారులు ముత్యాల ప్రియాంక, జీవన సంధ్య, ప్రదీప్ కుమార్ సహా పలువురు కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు,కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో న్యాయవాది శ్రీధర్ పిటిషన్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఇప్పటికే వందమంది పైన సుప్రీం కోర్టులో కేసులు వేశారు. నర్సాపురంకు చెందిన ప్రముఖ న్యాయవాది, విద్యావేత్త,మాలల ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు సోడ దాసి శ్రీధర్ కేసులో ఇంప్లీట్ అయ్యారు. ఈ విషయాన్ని పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోమవారం విలేకరులకు వివరించారు. 2004లో ఇదే విషయమై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసము వర్గీకరణ కుదరదని చెప్పినట్లు వివరించారు. అప్పటినుండి 2024 వరకు ప్రభుత్వం గానీ, సుప్రీంకోర్టు గాని ఈ విషయంలో ఎటువంటి కమిషన్ వెయ్యలేదని, జనగణ, కులగనన, ఎస్సీల ఆర్థిక పరిస్థితులు తదితర విషయాలపై ఎటువంటి సర్వే నిర్వహించకుండా విభజనకు సుప్రీంకోర్టు ఎలా తీర్పునిస్తుందని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు చట్ట సవరణ చేయడం ద్వారానే వర్గీకరణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు డైరీ నెంబర్ 40361లో పశ్చిమగోదావరి జిల్లా నుండి తాను ఇంప్లో అయినట్టు శ్రీధర్ తెలిపారు. దళితులను విభజించి పాలించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర కోణం తోనే ఆగస్టు 1న ఈ తీర్పు వెలువరించారని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు న్యాయవాది, భరత్ పి మనుబర్వాల కేసు డైరీ నెం. 40361/2024, తేది స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఇంప్లీడ్ అవ్వడం జరిగిందన్నారు.సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది భరత్ పి మనుబర్వాల లోక్ సభ స్పీకర్ ప్యానెల్ అడ్వకేట్ గా పనిచేసినారు.
ఈ సమావేశంలో మట్టా సుధీర్ మోహన్, వర్ధనపు ఏసురత్నం, మైలాబత్తుల ప్రభాకర్, నల్లి రాజేష్, బొల్లవరపు విజయభాస్కర్, సోడదాసి రత్నరాజు, మేడిద శ్రీమంత్, పాకెర్ల కిరణ్,నల్లి బుల్లిరాజు, కుసుమ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారంన పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు కేంద్రాన్ని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేసారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పలు విభాగాలను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. సుప్రియకు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ అంజయ్య, డా.గణేష్, డా.జాన్ హరీసన్, డా.రామకృష్ణ, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మునికోటి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్,గంట కృష్ణ, బందెల రవీంద్ర, పోలిశెట్టి సాంబ,నిప్పులేటి తారక రామారావు, ఏవి రమణ,కౌన్సిలర్ తోట అరుణ,కొప్పాడ కృష్ణవేణి, ఏడుకొండలు పాల్గొన్నారు.

# నర్సాపురం నుండి హైదరాబాద్‌కు నూతన బస్ సర్వీస్

## ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** నర్సాపురం నుండి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు కు నూతన బస్ సర్వీస్ ను శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు . సోమవారం స్థానిక బస్ స్టాండు నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి, ఎమ్మెల్యే నాయకర్ పాల్గొని, జెండా ఊపి ఈ బస్ సర్వీస్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, నర్సాపురం పట్టణం వాణిజ్య పరంగా ఎంతో పేరు గాంచిందని, అనేక మంది వ్యాపారస్తులు నిత్యం, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు ప్రయాణం సాగిస్తుంటారని, అలాంటి వారి కోసం త్వరలో మరిన్ని నూతన సర్వీసులను ఏర్పాటు చేస్తామని అన్నారు.అందులో భాగంగా ఈరోజు పట్టణం నుండి నేరుగా శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్ళు బస్ సర్వీస్ ను ప్రారంభించడం జరిగిందనిఅన్నారు.ఈ బస్ ప్రతీరోజుఉదయం 8.గంటలకు బయలుదేరుతుందని, మరలా శంషాబాద్ నుండి మరుసటి రోజు ఉదయం 7.30.ని.లకు బయలుదేరునని తెలిపారు. కావున నర్సాపురం నియోజకవర్గ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. టి. సి డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి. ధనలక్ష్మి, జనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, కౌన్సిలర్ లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సాంబ, బందెల రవీంద్ర, సర్పంచ్ తిరుమాని వెంకటరాజు, ఒడుగు ఏసుబాబు,గుబ్బల మార్రాజు, దొండపాటి స్వాములు, గంటా కృష్ణ, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారక రామారావు, కొప్పాడ అనంత, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ,పొన్నాల నాగబాబు, కొల్లు పెద్దిరాజు, కాగిత వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ఎన్డీఏదే

## - ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** సంక్షోభంలో సైతం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం ఆయన భీమడోలు మండలంలో పర్యటించారు. దీనిలో భాగంగా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలోని పెద లింగంపాడు ఆవాస ప్రాంతం, దుద్దే పూడి గ్రామాలలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లారు.కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ఎన్డీఏ ప్రభుత్వ భాగస్వామ్యంలో ఉపముఖ్యమంత్రి గా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, బి.సి. సంక్షేమ శాఖ జిల్లా అధికారి నాగరాణి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** కౌలు రైతులను ఈ కేవైసీ , పంటలబీమా అమలపరచాలని రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. రైతులు ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఎంతో కాలం నుండి శిగరాయపాలెం శ్రీ లక్ష్మీనరసింహస్వామి , శ్రీ అమృతేశ్వరస్వామి , శ్రీ భావాజీమఠం దేవస్థానాలకు చెందిన భూములు కౌలుకు సాగు చేసుకుని దేవస్థానానికి కౌలు చెల్లించి జీవనం చేస్తున్నాము. పంట భూములు మినహా ఏ విధమైన భూమి లేదన్నారు. మాకు గత తుఫానుకు పంట నష్టం జరిగిందని మరల ఈ తుఫానుకు పంట నష్టం వాటిలిందన్నారు. గతంలో కృష్ణాజిల్లా కలెక్టర్ కౌలు కార్డులకు అర్జీలు పెట్టుకోగా మంజూరు చేశారన్నారు. కౌలు కార్డులు పొందిన మేము రుణాలు పొందామని ప్రస్తుతం నష్టం వాటిల్లడంతో వాటిని తిరిగి చెల్లించే పరిస్థితిలో లేమన్నారు. ఈ ఏడాది కౌలు కార్డులు ఇవ్వని కారణంగా రుణాలు పొందలేని పరిస్థితులలో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది వస్తున్న తుఫాను , వరదల కారణంగా డ్రైన్లు గుర్రపుడెక్కతో నిండి నీరు పారుదల స్తంభించడంతో పంట పొలాలు ముంపున పడుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద డ్రైన్లు పూడిక తీసి సమస్యను సక్కపరచాలని రైతులు వినత పత్రాన్ని తహసిల్దార్ ఎస్ కె సుభానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకరపు నాగేశ్వరరావు , బురుబోయిన రాధాకృష్ణ , గేలం నరేష్ , మీగడ స్వామి , ఎం శ్రీనివాసరావు , ది సూర్యచంద్రరావు బి సత్యనారాయణ , కే శ్రీను , రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థినీ సెల్‌కి దూరంగా ఉండాలి

## పులకండం సత్యవేణి.ఐసిడిఎస్ సూపర్వైజర్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లంకల కోడేరు హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో , వ్యక్తిగత పరిశుభ్రత పై.విద్యార్థినులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం హైస్కూల్ హెడ్ మాస్టర్ పి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పులకడం సత్యవేణి మాట్లాడుతూ ప్రతివిద్యార్థినీ పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. అలాగే సెల్ కు దూరంగా ఉంటూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు వ్యక్తిగత పరిశుభ్రత. పరిసరాల పరిశుభ్రత. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి కె. రాజేష్ కుమార్. ఇంచార్జ్ హెడ్మాస్టర్ జి జనార్ధన్‌రావు. బి జయశ్రీ. మహిళా పోలీస్‌లు జి. లావణ్య .కె. ప్రసన్న. ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి. ఎం ఎల్ హెచ్ పి.మార్తమ్మ .హెల్త్ అసిస్టెంట్ దివాకర్ బాబు.. అంగన్వాడీ సిబ్బంది కే విజయ్ కుమారి. ఝాన్సీ. పార్వతి. ఆశా కార్యకర్తలు కే శ్యామల.పీవిజయకుమారి.బివెంకటలక్ష్మి.కెవిజయ కుమారిపాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి

మంగళవారం,
24 సెప్టెంబర్ 2024

3

# శాంతి హెూమం పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి




ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అపచారానికి నివృతిగా లఘు సం[ప్రోక్షణ మహా శాంతి హెూమం చిన్న వెంకన్న ఆలయంలో శాంతి హెూమం పంచాంగవ్యాలతో సం[ప్రోక్షణ నిర్వహించిన అర్చకులు హెూమం అనంతరం ఆవాహన కార్య[క్రమం [శ్రీవారి దగ్గర దినుసులు చల్లి కుంభ [ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్య[క్రమానికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హెూమంలో పాల్గొన్నారు.అనంతరం లడ్డు తయారీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్య[క్రమంలో ఆలయ అధికారులు, మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన [శీను, బిజెపి నాయకులు వాసు జనసేన పార్టీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ జూనియర్ కళాశాల 50 వసంతాల బ్రోచర్ విడుదల



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక ఛాంబర్స్ జూనియర్స్ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం లోగో ఆవిష్కరణ కార్య[క్రమం చేశారు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసాపురం సబ్ కలెక్టర్ అంబరీస్ పాల్గొన్నారు, కళాశాల యాజమాన్యం ఆయనను సత్కరించారు, విజయవంతంగా కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ కార్య[క్రమం త్వరలో స్వర్ణోత్సవాల చేయనున్నట్లు కళాశాల చైర్మన్ కారుమూరి వెంకట నరసింహారావు తెలిపారు, ఈ కార్య[క్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామరాజు, రేపాక [ప్రవీణ్ భాను డిగ్రీ కళాశాల [ప్రిన్సిపల్ దిరిశాల వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల [ప్రిన్సిపల్ ఓల్ గా , తట్టవర్తి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు,

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే పులపర్తి



**భీమవరం,మేజర్‌న్యూస్:**మున్సిపల్ కార్యాలయంలో "స్వచ్ఛతాహి సేవ" కార్య[క్రమంలో భాగంగా ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్, రాఘవ రాజు చారిటబుల్ [టస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజ నేయులు సంయుక్తంగా సందర్శించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పట్టణాలు, [గ్రామాలు పరిశు[భంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించడం సంతోషకరమని, వీరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంతైనా అవసరమని, ఈ పరీక్షలు నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలతో మా[త్రమే సరిపెట్టకుండా, [క్రమం తప్పకుండా వైద్య సేవలు అందించాలని, రక్త పరీక్షల ద్వారా ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే, వెంటనే వైద్య సహాయాన్ని అందించి, అవసరమైన మందులను [ప్రభుత్వ ఆసుప[త్రుల ద్వారా ఇవ్వాలన్నారు. పరీక్షలు చేయించుకుంటున్న కార్మికుల వివరాలను [ప్రత్యేకంగా రిజిస్టర్‌లో నమోదు చేసి, వారిని నిరంతర వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్లను ఆదేశించారు. జిల్లాలో ఆకివీడు, నరసాపురం, పెనుగొండ, తాడేపల్లిగూడెం [ప్రాంతాలలో కూడా పారిశుద్ధ్య కార్మికుల కోసం మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, మంగళవారం మరికొన్ని [ప్రాంతాల్లో ఈ క్యాంపులు నిర్వహించబడ తాయన్నారు. ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్, రాఘవ రాజు చారిటబుల్ [టస్ట్ ద్వారా సుమారు రూ.3.20 లక్షల విలువైన రక్త పరీక్ష లను ఉచితంగా నిర్వహించడం అభినం దనీయమని చెప్పారు. శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ [ప్రభుత్వ బాధ్యత అని, ఈరోజు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వీలుగా వైద్య సేవలు అందించడం సంతోషకరమని అన్నారు.

ఈ కార్య[క్రమంలో ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్ అధినేత సిహెచ్. కృష్ణంరాజు, రాఘవ రాజు చారిటబుల్ [టస్ట్ సభ్యులు అల్లూరి వంశీకృష్ణ, డిఎంహెచ్వో డా.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఆర్. రామచం[ద రెడ్డి, ఆరోగ్య[శ్రీ కోఆర్డినేటర్ డా. కీర్తి, [శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ సిహెచ్. రంగ సాయి, పారి[శామికవేత్త వేగేశ్న కృష్ణంరాజు, స్థానిక [ప్రజా[ప్రతినిధులు, ఇతర [ప్రముఖులు పాల్గొన్నారు.

# దళిత సంఘాలు ఆందోళన

## ఎమ్మెల్యే రఘురామపై పీఎస్‌లో ఫిర్యాదు




భీమడోలు,మేజర్‌న్యూస్: కాళ్ల మండలం ఏలూరుపాడులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చి[తపటాన్ని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు తొలగించడాన్ని తీ[వంగా ఖండిస్తున్నామని ఏపీ సర్పంచ్ ఎస్సీ ఛాంబర్ అధ్యక్షులు డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం సాయం[తం భీమడోలు జంక్షన్‌లో దళితసంఘాల నాయకులు ఆందోళన కార్య[క్రమం నిర్వహించారు. తక్షణం రఘురామ పై ఎస్సీ అ[టాసిటీ కేసు నమోదు చెయ్యాలని ఆయనను అసెంబ్లీ నుండి భర్తరఫ్ చెయ్యాలంటూ దళిత నాయకులు నినాదాలు చేసారు. ఆందోళనలో భాగంగా భీమడోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ చలపతిరావుకు ఫిర్యాదు చేసారు.ఈసందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూఅంబేద్కర్‌పై,దళితులపై విమర్శలుచేస్తేసహించేది లేదన్నారు. రఘురామకృష్ణంరాజు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే చలో ఏలూరుపాడు పిలుపునిస్తామన్నారు.ధర్నాలోదళిత నాయకులు ముళ్లగిరి జాన్సన్,పాము మాన్సింగ్,అంబటినాగేంద్ర [ప్రసాద్,వెంపా వెంక[టావు, కూరపాటి రవికుమార్.కుచేర్లరాజేష్,కాలిరవి పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఖరీఫ్ ధాన్యం సేకరణ

**7వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేం[ద్రాలు [ప్రారంభం**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో [ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా సేకరించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు అవసరమైన నాణ్యమైన గోనె సంచులు అందించడం, తేమశాతం లెక్కించడం,ధాన్యం రవాణాకు వాహనాలు ఏర్పాటు అంశాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధా[త్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం జిల్లా స్థాయి ధాన్యం సేకరణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జేసీ ధా[త్రిరెడ్డి మాట్లాడుతూ

జిల్లాలో [ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేం[ద్రాలను అక్టోబర్, 7వ తేదీ నుండి [ప్రారంభించేందుకు పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 5 లక్షల 77 వేల 642 మె[ట్రిక్ ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగిందని, అందుకు తగిన విధంగా ధాన్యం కొనుగోలుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.ఈనెల 25వ తేదీ నుండి రైతులకు గోనెసంచుల అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ పోర్టల్ లో రైస్ మిల్లర్లు రిజి[స్ట్రేషన్లు జరిగేలా చూడాలన్నారు. ఈ-పంట నమోదు, రైతుల ఈ-కెవైసి నూరుశాతం పూర్తి కావాలన్నారు. రైతులు వారు కోరుకున్న రైస్ మిల్లులకే ధాన్యం పంపించేందుకు చర్యలు తీసుక్కుడుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు [ప్రక్రియపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు ఈనెల 24వ తేదీ నుండి రైతు సదస్సులు నిర్వహించాలన్నారు. సేకరించిన ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాలకు జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతు సేవా కేం[ద్రం నుండి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించే సమయంలో తేమశాతం ఖచ్చితంగా లెక్కించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో ఫిర్యాదులు నమోదుకు ఏలూరు జిల్లా కలెక్టరేట్లో కం[ట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేయాలని, కం[ట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ ను జిల్లాలోని రైతులందరికీ తెలియజేయాలన్నారు. రైతు సేవా కేం[ద్రంలో తేమ శాతం కొలిచే యం[త్రాలు, తూనికలు స[క్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో ఎక్కడా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ధాన్యం సేకరణను పర్యవేక్షించాలన్నారు.

సమావేశంలో ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, వ్యవసాయ శాఖ,మత్స్య శాఖల జాయింట్ డైరెక్టర్లు హబీబ్ భాషా, నాగలింగాచారి, ఉప రవాణా కమీషనర్ ఎస్.శాంతకుమారి, జిల్లా సహకారశాఖాధికారి [శ్రీనివాస్, తహసీల్దార్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ యజమానులు అసోసియేషన్ [ప్రతినిధులు, [ప్రభృతులు పాల్గొన్నారు.

# క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా ముచ్చర్ల పూర్తి బాధ్యతలు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:**[శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నకు తాత్కాలిక కార్యనిర్వాహణాధికారి గా పనిచేయుచున్న ముచ్చర్ల [శ్రీనివాసరావు ను పూర్తి భాధ్యతలు స్వీకరించు విధముగా కమిషనర్ దేవాదాయశాఖ విజయవాడ వారు సోమవారం ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది, వారి ఉత్తర్వులు అనుసరించి సదరు దేవస్థానం పూర్తి భాధ్యతలు స్వీకరించారు,

# బ్యాగు దొంగతనాల ముఠా సభ్యుల్ని అరెస్టు చేసిన పోలీసులు

**భీమడోలు, మేజర్ న్యూస్:** ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటలకు భీమడోలు బస్టాండ్ సమీపంలో జరిగిన బ్యాగు చోరీ కేసులో భీమడోలు పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ద్వారకాతిరుమల వైపు పోవు రోడ్డులో బృందావన్ హెూటల్ వద్ద ఏ -1 గంటా భీమరాజు, తుడుము వీధి, మాడుగుల [గ్రామం మండలం, చట్టము తో ఘర్షణ పడిన బాలుడు అనువార్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 2 లక్షల80 వేల రూపాయల నగదు స్వాధీన పరచుకున్నారు.

# నాటు సారాపై పోలీసుల దాడి



**కుక్కునూరు. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బర్లమడుగు [గ్రామానికి చెందిన సోంది దుర్గయ్య అనే వ్యక్తి వద్ద 25 లీటర్ల నాటు సారా ఉందని పోలీసులకు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి 25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపిస్తున్నట్లు స్థానిక ఎస్సై రామకృష్ణ ఒక [ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు

# సిపిఎం గాంధీ నగరం శాఖ కార్యదర్శిగా మంచెళ్ల ఇస్సాకు



ఏలూరు, మేజర్ న్యూస్: స్థానిక గాంధీ నగరం సుందరయ్య [గంథాలయం నందు సోమవారం గాంధీనగరం ఏరియా సిపిఎం పార్టీ శాఖ మహాసభ జరిగింది.ఈసభలో పార్టీ సీనియర్ నాయకులు కంది విశ్వనాథం మాట్లాడుతూ శాఖ కార్యకలాపాలపై నివేదిక [ప్రవేశపెట్టారు. శాఖ సభ్యులందరూ చర్చించి భవిష్యత్తు [ప్రణాళిక కర్తవ్యాలను రూపొందిం చుకున్నారు. పార్టీ గాంధీనగరంశాఖ కార్య దర్శిగామంచెళ్ళ ఇస్సాకును ఎన్నుకున్నారు.గాంధీనగరం ఏరియాలో [డైనేజీలు ఆ[క్రమణకు గురయ్యాయని, చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లు జలమయం అవుతున్నాయని ఆన్నారు. జాలిపూడి [డైనేజీ వరకు [డైనేజీ ఆ[క్రమణ తొలగించాలని , అప్పుడే ఆర్ఆర్ పేట, గన్ బజార్, పవర్ పేట వర్షాలకు రోడ్లు ముంపుకు గురి కాకుండా ఉంటాయని అన్నారు .పవర్ పేట లోయర్ [బ్రిడ్జిలు వాటర్ రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని శాఖ తీర్మానించింది. ఇంకా ఈ సమావేశంలో జె గోపి ఏ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకు తగిన గుర్తింపు

**ఎమ్మెల్యే బడేటి చంటి నూతన కో-ఆప్షన్ సభ్యులుగా చోడే, కొల్లేపల్లి, జాలా సుమతి నామినేషన్లు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** పార్టీకి విధేయులుగా పనిచేసిన వారికెప్పుడు తగిన గుర్తింపు లభిస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఎన్నో ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీకి సేవలందించడంతో పాటూ కష్టకాలంలో పార్టీకి కొండంత అండగా ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, మాజీ కౌన్సిలర్, టిడిపి మాజీ పట్టణాధ్యక్షులు కొల్లేపల్లి రాజు, మాజీ కార్పొరేటర్ జాలా సుమతిని కార్పొరేషన్ పాలక మండలి కో - ఆప్షన్ సభ్యులుగా ఎంపిక చేసినట్లు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే [ప్రకటించారు. రానున్న రోజుల్లో నగరాభివృద్ధిలో వీరు కూడా భాగస్వాములవుతారని బడేటి చంటి పేర్కొన్నారు. అనంతరం చోడే వెంకటరత్నం, కొల్లేపల్లి రాజు, జాలా సుమతి ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ జి చం[ద్రయ్యకు తమ నామినేషన్ ప[త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరాన్ని అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు అనుభవజ్ఞులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సముచిత స్థానం కల్పించి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిబోయిన శివ[ప్రసాద్, చోడే బాలు, నాయకులు నెరుసు గంగరాజు, జంపా సూర్యనారాయణ, మారం అను, జాలా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెదవేగి ఎంపీడీవోగా పి.శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం



**పెదవేగి, మేజర్ న్యూస్:**పెదవేగి ఎంపిడిఓగా పులవర్తి [శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇదే మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తూ ఇక్కడ నుండి బదిలీపై భీమడోలు మండలానికి వెళ్లారు. ఎన్నికల బదిలీలలో భాగంగా [శ్రీనివాస్ కుక్కునూరు మండలానికి వెళ్లారు. ఎన్నికల విధులపై గుడివాడ నుండి బదిలీపై వచ్చి ఇక్కడ పనిచేసిన వెంకట రమణ ఎన్నికల అనంతరం పెదవేగి నుండి వెళ్లిపోయారు.గత రెండు నెలలుగా పెదవేగి ఎంపిడిఓ పోస్ట్ ఖాళీగా ఉంది.డెప్యుటేషన్ బదిలీలతో బాటు [ప్రభుత్వం సాధారణ బదిలీలకు కూడా అనుమతులు మంజూరు చేయడం తో కుక్కునూరు ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న [శీని వాస్‌నిపెదవేగి ఎంపిడిఓగా బదిలీ చేయడంతో [శ్రీనివాస్ సోమవారం ఉదయం పెదవేగి ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఏర్పాటుచేసిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది మంచి [ప్రభుత్వం అనే కార్య[క్రమాన్ని ఈనెల 26వ తేదీ లోపు మండల వ్యాప్తంగా పూర్తి చేయాలని ఎంపీడీవో పి [శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇది మంచి [ప్రభుత్వం అనే కార్య[క్రమాన్ని [ప్రతి గడపకు వెళ్లి స్టిక్కర్లు అందించడంతోపాటు [ప్రజల అభి[ప్రాయాలను తెలుసుకోవాలని, అలాగే ఏ రోజు చేసిన పనిని ఆరోజు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్య[క్రమంలో కార్యదర్శులు [ప్రసాద్, విజయ్, జితేం[ద, బాబ్జి, కే [శ్రీనివాస్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజులు పాలనలో ప్రజలు హర్షం



**కలిదిండి, మేజర్‌న్యూస్:** చం[దబాబు నాయుడు ముఖ్యమం[త్రిగా ఎన్డీఏ కూటమి [ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పరిపాలన అన్ని వర్గాల [ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి రా[ష్ట బీసీ సెల్ కార్యదర్శి అం[డాజు [శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట [గ్రామంలో ఇది మంచి [ప్రభుత్వం కార్య[క్రమములో భాగంగా [ప్రభుత్వ అధికారులు నాయకులు తో కలిసి గోడ స్టిక్కర్ అంటించి కరప[త్రాలను [ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా [శ్రీనివాసరావు మాట్లాడుతూ చం[దబాబు ముఖ్యమం[త్రిగా వంద రోజుల పరిపాలనలో పింఛను 4000 రూపాయలకు పెంచడం డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ ధాన్యం రైతుల బాకీ చెల్లింపు అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు వరద సహాయ కార్య[క్రమాల ముమ్మరం చేయడం వంటి కార్య[క్రమాలతో రా[ష్ట [ప్రజల మన్నాలను కూటమి [ప్రభుత్వం పొందిందని తెలిపారు. అలాగే మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశాలలో బీసీలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కొరకు తీర్మానం చేసి పంపించడం కూటమి [ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమని తెలిపారు. ఈ కార్య[క్రమంలో కూటమి నాయకులు నాగిడి వీర[బహ్మం, అం[డాజు దుర్గారావు, ఒడుగు గణపతి, మోకా రామకృష్ణ, పెదసింగు చం[దరాజు, కొల్లాటి గోకనేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి జి. శవ్య సాయితేజ , వెల్ఫర్ అండ్ ఎడ్యుకేషన్ అధికారి పి. చిన్ని కృష్ణ , కె.ధన్మం[త్రి విలేజ్ సర్వేయర్, ఎం.వేంకటేశ్వర రావు విలేజ్ ఫిషరీస్, ఎం. ఏడుకొండలు, విఆర్ఓ ,బి. మహేం[ద వర్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ దేవస్థానంలో ధార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి



**పెదవేగి, మేజర్‌న్యూస్ :** [ప్రసిద్ధ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎటువంటి లోపాలు జరుగకుండా ఉండాలంటే పాలకమండలిలో ధార్మికసంఘాల [ప్రతినిధులకు [ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా [బాహ్మణ సేవాసమితి ఉపాధ్యక్షుడు పెనుమాక వాసుదేవరావు, ముఖ్యమం[త్రి నారా. చం[దబాబునాయుడుకు విన్నవించారు. వెదవేగి మండలం కూచింపూడిలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గడచిన ఐదేళ్ళ జగన్మోహన్ రెడ్డి [ప్రభుత్వం హయాంలో ఘోరమైన తప్పిదాలు జరిగాయని తెలుస్తోందని. ఇది హిందువులెవ్వరూ జీర్ణించుకోలేని పచ్చి నిజాలని ఆయన ఆ[గహం వ్యక్తంచేశారు. ఇది క్షమించరాని నేరమని, సాక్షాత్తు వైకుంఠ వేంకటేశ్వరుడు కొలువైన తిరుమల కొండనే అపవి[తం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో లోతైన విచారణ జరిపించి, బాధ్యులను తక్షణం అరెస్టుచేసి, కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమం[త్రిని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ఉండాలంటే టీటీడీ పాలకమండలిలో దార్మికసంఘాలు, హిందూమత సంస్థలు, పీఠాదిపతులు, ఆగమశాస్త్ర పండితుల వంటివారికి చోటుకల్పించే దిశగా ఆలోచన చేయాలని ఆయన ముఖ్యమం[త్రిని కోరారు. ఈ కార్య[క్రమలో పిరాట్ల సు[బహ్మణ్యశాస్త్రి, [శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు నోటీసులు

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** టిట్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు నోటీసులు జారీ చేశారు, నేరుగా బ్యాంక్ అధికారులు రంగంలోకి దిగి బకాయిలను వెంటనే చెల్లించాలని ఒత్తిడి పెంచారు, దీంతో లబ్ధిదారులు భయాందోళన నెలకొంది, 2024 ఎన్నికల ముందు ఎన్ డి ఏ కోటమి [ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా బ్యాంకు రుణాలను పూర్తిగా [ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇవ్వడంతో [ప్రజలు అదే [భమలో ఉండిపోయారు, అయితే బ్యాంకు రుణాలను చెల్లించాలా వద్ద మీ మాసంలో లబ్ధిదారులు ఉండిపోయారు,

దీనిపై మం[త్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు, నేటికీ కొంతమందికి గృహాల రిజి[స్ట్రేషన్ ఆగిపోయింది, గృహాలలో నివాసం ఉంటున్న పలువురుకు కనీసం మౌలిక సదుపాయాలు అందడం లేదు, మంచినీటి కొరత అలాగే పైన అంతస్తులో స్లాబులు నీరు లీకేజ్ అవి కారిపోతున్నాయని లబ్ధిదారులు




వాపోతున్నారు, గృహాలకు రంగులు వేస్తున్నారు తప్ప, మంచినీటి ట్యాంకు నిర్మాణం పనులు సాగడం లేదు, ఎప్పటికైనా దీనిపై క్లారిటీ ఇవ్వవలసి ఉంది,

# మిలటరీ కాలనీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అభివృద్ధి పనుల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ముందుంటుందని ఎమ్మెల్యే బొలిశెట్టి [శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానికుల సహకారంతో ఒకటో వార్డు మిల[టీ కాలనీ నుంచి స్థానిక ఎన్ఐటికి బైపాస్ రోడ్డుకు, కొండలమ్మ గుడి మెయిన్ రోడ్డుకు వెళ్లేలాగా అ[ప్రోచ్ రోడ్డు కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బొలిశెట్టి [శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం దిక్సూచిగా మారిందని, ముఖ్యమం[త్రి నారా చం[దబాబు నాయుడు, ఉప ముఖ్యమం[త్రి పవన్ కళ్యాణ్ సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ఈరోడ్డు వైడింగ్‌లో [ప్రభుత్వ నిబంధనల [ప్రకారం పాక్షికంగా ఇల్లు కొంత భాగం తొలగించాల్సి రావడంతో మరమత్తు పనుల కోసం వెంటనే తక్షణ సాయం కింద ఎమ్మెల్యే [శ్రీనివాస్ తన సొంత నిధులు 20,000 రూపాయలను బాధితుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్య[క్రమంలో కమిషనర్ మురళీ కృష్ణ, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, కాళ్ళ గోపికృష్ణ, చాపల రమేష్, అంతదర్,కొల్లి నానిబాబు, వడితే మూర్తి, రాజాల జగపతి, చం[ద్రకిరవి, చం[ద్రాకి అరవింద్, గుండుమోగుల సురేష్, పైబోయిన వెంకటరామయ్య,మాద్దాలమణికుమార్ , బయనపాలేపు ముఖేష్, కూచిపూడి రత్నజీ, [ప్రభుత్వ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.